

తెలంగాణ రాష్ట్ర డైరీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా గుత్తా సుఖేందర్ రెడ్డి తనయుడు అయిన అమిత్ రెడ్డి నియమిస్తున్నట్లు ఉత్తర్వులు జారీచేసిన ప్రభుత్వం.


# సూర్య

www.suryaa.com

17 వ వసంతంలోకి

నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట

బుధవారం 21, ఆగస్టు 2024 పేజీలు - 8


### వర్షాల నేపథ్యంలో

# జిల్లా కలెక్టర్‌లు అప్రమత్తంగా ఉండాలి

## రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి







**ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో**

రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాల నేపధ్యంలో ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా జిల్లా కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర రెవిన్యూ, సమాచార, పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశించారు. మంగళవారం అయన ఖమ్మం నుండి రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లు జిల్లా అధికారులతో భారీ వర్షాలు, ధరణి, నూతన రెవిన్యూ చట్టంపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వాతావరణ శాఖ హెచ్చరికల మేరకు రానున్న 5 రోజులపాటు రాష్ట్రంలో భారీ వర్షాలు కురిసేందుకు అవకాశం ఉందని, అందువల్ల జిల్లా కలెక్టర్లు అప్రమత్తంగా ఉండడంతో పాటు, ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని, వర్షాల వల్ల ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాలని, ముఖ్యంగా ప్రజల ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా అవసరమైన ముందస్తు చర్యలు చేపట్టాలని అన్నారు. వర్షాల పట్ల నిర్లక్ష్యంగా ఉండవద్దని ,ఎక్కడైనా సమస్య ఉన్నట్లయితే వెంటనే పరిష్కరించాలని, లేని పక్షంలో రాష్ట్రస్థాయి అధికారుల దృష్టికి తీసుకురావాలని ఆయన ఆదేశించారు. భారీ వర్షాలను దృష్టిలో ఉంచుకుని పాఠశాల విద్యార్థులు ఇబ్బందులు పడకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, స్థానిక పరిస్థితుల ఆధారంగా పాఠశాలలకు సెలవు ప్రకటించడం లేదా నడిపించడం చేయాలని అన్నారు. ప్రస్తుత రెవెన్యూ చట్టంలో మార్పులతో తీసుకురానున్న కొత్త రెవిన్యూ చట్టంపై ఈనెల 23 ,24 తేదీలలో జిల్లా స్థాయిలో వర్క్ షాప్ నిర్వహించి మేధావులు, సీనియర్ సిటిజన్ల అభిప్రాయాలను తీసుకొని రాష్ట్ర స్థాయికి పంపించాలని ఆయన కోరారు. ధరణి సమస్యలను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని, జిల్లా కలెక్టర్లు పెండింగ్లో ఉన్న అన్ని ధరణి సమస్యలపై వెంటనే చర్యలు తీసుకోవాలని చెప్పారు. అదేవిధంగా ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను వేగవంతం చేయాలని, గతంలో ఏవైనా డాక్యుమెంట్లు అప్లోడ్ చేయనట్ల యితే ఇప్పుడు అప్లోడ్ చేసేందుకు అవకాశం ఉన్నందున అలాంటి వాటిని గుర్తించి అప్లోడ్ చేయించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ రానున్న 5 రోజులపాటు, భారీ వర్షాలు కురిసేం దుకు ఆస్కారం ఉందన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో జిల్లా కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా సాగునీటి ట్యాంకులు, చెరువులు, కుంటల వద్ద జాగ్రత్తలు తీసుకోవాలని, వాగులు, వంకలు, కల్వర్టులు పొంగి ప్రవహిస్తున్న చోట ప్రత్యేకంగా సిబ్బందిని ఏర్పాటు చేసి హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలని, అవసరమైతే ట్రాఫిక్‌ను మళ్ళిం చాలని తెలిపారు. ఈ నెల 25 వరకు వాతావరణ శాఖ ఎల్లో హెచ్చరిక జారీ చేసిందని అన్నారు. పరిస్థితులను బట్టి ఆయా జిల్లాలలో పాఠశాలలను మూసి వేయడం లేదా నడిపించడం చేయాలన్నారు. రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి ఆదేశాల మేరకు రానున్న కొత్త రెవిన్యూ చట్టంపై ఈ నెల 23, 24 తేదీలలో వర్క్ షాప్‌లు నిర్వహించాలని ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న ధరణి దరఖాస్తులు అన్నింటిని ఒక కొలిక్కి తీసుకు రావాలని, ఎక్క డైనా సందేహాలు తలెత్తితే తమ దృష్టికి తీసుకురావాలని చెప్పారు. రెవెన్యూ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్ ఇతర అధికారులు రాష్ట్రస్థాయి నుండి హాజరుకాగా, జిల్లా నుండి కలెక్టర్ సి.నారాయణరెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి.పూర్ణచంద్ర, అదనపు కలెక్టర్ జే.శ్రీనివాస్, ఆర్‌డిఓలు, మున్సిపల్ కమిషనర్లు, అధికారులు వీడియో కాన్ఫరెన్స్‌కు హాజరయ్యారు.

# సూర్య ఫోటో గ్రాఫర్‌కు సన్మానం



నల్గొడ అర్బన్, మేజర్‌న్యూస్ : ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర సమాచార శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి ఫోటోగ్రఫీ పోటీల్లో అవార్డు గెలుచుకున్నందుకు నల్గొండ జిల్లా సూర్య కార్యాలయంలో ఉమ్మడి జిల్లా బ్యూరో దోసపాటి సత్యనారాయణ సన్మానించి అభినందించారు. వారు మాట్లాడుతూ ఇప్పటివరకు నేషనల్ రాష్ట్రస్థా యి ఏడు అవార్డులు రావడం చాలా అనందంగా ఉందన్నారు. ముందు ఇం కా మరెన్నో అవార్డులు అందుకోవాలని కోరారు.

# ట్రామా కేర్ సెంటర్‌కు స్థల పరిశీలన

## జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి



**ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో**

హైదరాబాద్ - విజయవాడ జాతీయ రహదారి పై కట్టంగూరు మండలం వామనగుండ్ల శివారులో ట్రామా కేర్ సెంటర్ ఏర్పాటుకు అవసరమైన స్థలాన్ని సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ సి.నారా యణరెడ్డి కట్టంగూర్ తహసిల్దార్ ప్రసాద్‌ను ఆదేశించారు. మంగళవారం ఆయన హైదరాబాద్- విజయవాడ జాతీయ రహదారిపై కట్టంగూరు మండలం వామన గుండ్ల గ్రామ సరిహద్దుల్లో ట్రామా కేర్ సెంటర్ ఏర్పాటు కై స్థలాన్ని పరిశీలించారు. 3 రోజుల్లో గుర్తించిన స్థలంలో ప్రభుత్వ స్థలం, ఖాళీ స్థలాన్ని స్పష్టంగా విభజించి హద్దులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అంతేకాక గుర్తించిన స్థలంలో చెట్లను తొలగించాలని, చెత్త, చెదారాన్ని తీసివేసి చదును చేయించాలని తహసిల్దార్‌ను ఆదేశించారు. వామన గుండ్ల పంచాయతీ కార్యదర్శి జయసుధతో గ్రామంలో ఫీవర్ సర్వే వివరాలను, శానిటేషన్, ఎల్ఆర్ఎస్ ప్రక్రియలపై అడిగి తెలుసుకున్నారు.

# వర్షాల కారణంగా జిల్లాలో ప్రాణ నష్టం, ఆస్తి నష్టం సంభవించారాదు

## జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి



**నల్గొండ జిల్లా బ్యూరో**

భారీ వర్షాల కారణంగా జిల్లాలో ఎలాంటింప్రాణ నష్టం, ఆస్తి నష్టం సంభవించకుండా అధికారులు ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి ఆదేశించారు. మంగళవారం ఆయన జిల్లా, మండల స్థాయి అధికారులతో వివిధ అంశాలపై టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు వారి పరిధిలో వర్షాల వల్ల ఇబ్బందులు తలెత్తేందుకు ఆస్కారం ఉన్న ప్రాంతాలను తక్షణమే గుర్తించి ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని, మనుషులు, జంతువులకు ఎలాంటి ప్రాణ హాని జరగకుండా చూడాలని, అలాగే ఆస్తి నష్టం జరగకుండా చూడాలని, పడిపోయేందుకు సిద్ధంగా ఉన్న ఇండ్లలో ఎవరు నివాసం ఉండకుండా ఖాళీ చేయించి సురక్షిత ప్రాంతాలకు తరలించాలని, కంచె లేని

మిగతా 2లో

# గంజాయి సేవించి పట్టుబడిన 70 మంది యువకులు

## వారి తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సిలింగ్



**నల్గొండ జిల్లా బ్యూరో**

మంగళవారం నల్గొండ జిల్లాను గంజాయి/డ్రగ్స్ రహిత జిల్లాయే లక్ష్యంగా మిషన్ పరివర్తన్‌లో భాగంగా జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ రాములు నాయక్ ఆధ్వర్యంలో నల్గొండ సబ్ డివిజన్ పరిధిలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి దాదాపు 70 మంది గంజాయి సేవించి పట్టుబడిన యువకులకు వారి తల్లిదండ్రుల సమక్షంలో గంజాయి సేవిస్తే ఆరోగ్యంపై పడే ప్రభావం, దాని వల్లనే కలిగే దుష్పరిణామాలు, నష్టాల గురించి డాక్టర్ సైక్రియాట్రిస్ట్ శివకుమార్‌చే జిల్లా పోలీస్ కార్యాలయంలో కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మిషన్ పరివర్తన్‌లో భాగంగా గంజాయి/డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా జిల్లాను ఏర్పాటు చేయుటకు ప్రతి రోజు స్పెషల్ డ్రైవ్‌లు నిర్వహిస్తున్నామని, గాంజా విక్రమించిన, సేవించిన, అక్రమ రవాణా చేసని చర్యలు తప్పవని హెచ్చరించారు. యువత మాదక ద్రవ్యాల బారిన పడకుండా తల్లిదండ్రులపై బాధ్యత ఉందని అన్నారు. ఎవరైనా డ్రగ్స్, గంజాయి విక్రయించిన, రవాణ చేసిన, సేవించినట్లు తెలిస్తే వెంటనే డ్రగ్స్ కంట్రోల్ నంబర్ 8712670266కి సమాచారం అందించాలని వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసియర్బి డిఎస్పీ సైదా, నల్గొండ 1 టౌన్ సిఐ రాజశేఖర్ రెడ్డి, 2 టౌన్ సిఐ డానియల్, ఆర్ఐ సంతోష్, ఎస్సైలు సైదా బాబు, మానస, సిబ్బంది పాల్గొన్నారు.

సూర్య



# ఉధృతంగా ప్రవహిస్తున్న మూసి

## జూలూరు-రుద్రవెల్లి గ్రామాల మధ్య రాకపోకలు బంద్



భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : హైదరాబాదులో భారీగా కురుస్తున్న వర్షాలకు మంగళవారము మండల పరిధిలోని జూలూరు- రుద్రవెల్లి బ్రిడ్జి పై మూసి ఉధృతంగా ప్రవహిస్తుండడంతో రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. ఈ సందర్భంగా అధికారులు బ్రిడ్జి వద్దకు వెళ్లి మూసి ప్రవాహాన్ని పరిశీలించారు. అనంతరము భారీకేడ్లు, పోలీసు పహారాతో ప్రజలను, వాహనదారులను అప్రమత్తం చేశారు.

# మండల వ్యవసాయ అధికారిగా కె.శైలజ బాధ్యతల స్వీకరణ



భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : రాజేంద్రనగర్ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ల్యాబ్‌లో అగ్రికల్చర్ అధికారిగా పనిచేస్తున్న కె.శైలజ పోచంపల్లి వ్యవసాయ అధికారిగా మంగళవారము బాధ్యతలు స్వీకరించారు. గతంలో పని చేసిన ఎజాజ్ అలీ ఖాన్ బదిలీపై రామన్నపేట మండల వ్యవసాయ అధికారిగా బాధ్యతలు తీసుకున్నారు.

# ప్రజా కళలల ద్వారా ప్రజలను చైతన్యం చేయడమే అంజన్నకు ఘన నివాళి

## గంటేపాక శివ కుమార్ ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు



రామన్నపేట, మేజర్‌న్యూస్ : కళా రూపాలను పోరాట ఆయుధంగా చేసుకొని ప్రజాసమస్యల పై ఉద్యమించడమే అంజన్నకు ఇచ్చే ఘనమైన నివాళి అని, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు గంటెపాక శివకుమార్ అన్నారు. మంగళవారం స్థానిక సిపిఎం ఆఫీస్‌లో ప్రజానాట్యమండలి మాజీ జిల్లా అధ్యక్షుడు, కళ సారధి కారుపోతుల అంజన్న 29వ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి నల్లగొండ జిల్లా అక్షర కళజాత ద్వారా 5000 మంది కళాకారులను తయచేసిన అంజన్న ఒక్క నల్లగొండ జిల్లాలోనే కాదు వీధి వీధిన దేశమంతట ఢిల్లీ కలకత్తా లాంటి మహా నగరాలలో ఆట- పాట పల్లెసుద్దుల ద్వారా ప్రజా సమస్యలపై తమ ఆటా పాటలను ఆయుధంగా చేసుకొని ప్రజలను పోరాటల వైపు మల్లించి ప్రజలను చైతన్యం చేశారు ప్రస్తుత ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజానాట్యమండలి తమ పాటలతో ప్రజలను పోరాటం వైపు మల్లించడంతో పాటు ప్రజలను చైతన్య పరచడమే అంజన్నకు ఇచ్చే గణమైన నివాళిని, గంటేపాక శివ కుమార్ అన్నారు. ఈకార్యక్రమంలో ప్రజానాట్యమండలి జిల్లా నాయకులు కందుల హనుమంతు, పండుగ రాజమల్లు, తుర్కపల్లి నరేష్, మండల అధ్యక్షులు నకిరేకంటి సురేష్, మేడి పృథ్వీ తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ అధికారికి స్వాగతం

## పర్టిలైజర్, విత్తనాల షాప్ యజమానులు



పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : మండల వ్యవసాయ అధికారిగా నూతనంగా విచ్చేసిన భానోత్ అనిల్ కుమార్‌ను మండల కేంద్రంలో రైతు వేదికలో రైతులు ఫర్టిలైజర్ అండ్ విత్తనాల డీలర్స్ యజమాన్యం మర్యాదపూర్వకంగా స్వాగతం పలికి శాలువా కప్పి పుష్పగుచ్చం అందజేసి ఘనంగా సన్మానించినారు. ఈ కార్యక్రమంలో గుండు లక్ష్మీనారాయణ, జడ అభినవ్, బిట్టు హరీష్, ముదిగొండ సందీప్, జానీ, భీమ్ పంగు ప్రవీణ్, సంతోష్, మహేష్, కనకయ్య, ప్రవీణ్, ఆంజనేయులు వివిధ గ్రామాల రైతు సోదరులు సోదరీమణులు పాల్గొన్నారు.

# పిఆర్‌టియుటిఎస్ సభ్యత్వ నమోదు



పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : పెన్‌పహాడ్ మండలంలో వివిధ గ్రామాలలో పాఠశాలల్లో పిఆర్‌టియుటిఎస్ అధ్యక్ష, ప్రధానకార్యదర్శిలు సంధ్యాల వినోద్ మరియు నల్ల శ్రీనివాసులు ఆధ్వర్యంలో మండలంలోని టిఎస్‌ఎంఎస్ అనాజీపురం, జెడ్పిహెచ్ఎస్ అనాజీపురం, మండల ప్రజా పరిషత్ ఉన్నంత పాఠశాల దోసపహాడ్, జెడ్‌పిహెచ్ఎస్ అన్నారం, యుపిఎస్ పొట్లపహాడ్, కేజీబీవీ పెనపహాడ్, మండల ప్రజా పరిషత్ సింగిరెడ్డిపాలెం, మొదలగు పాఠశాలల్లోని ఉపాధ్యాయులకు 2024-25 సంవత్సరం కు పిఆర్‌టియుటిఎస్ సభ్యత్వం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఉమ్మడి నల్లగొండ జిల్లా మాజీ అధ్యక్షులు, మాస పత్రిక సంపాదక కమిటీ సభ్యులు తంగేళ్ల జితేందర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలు సాధించడంలో పిఆర్‌టియు సంఘం ఎల్లప్పుడు చురుకుగా పనిచేస్తుంది అని, త్వరలో పిఆర్‌సి అమలు, పెండింగ్ డిఏల మంజూరు, క్యాష్ లెస్ హెల్త్ కార్డ్స్ మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు బదిలీలు, ప్రమోషన్స్ చేపట్టడం కేజిబివి ఉపాధ్యాయులకు ఆప్షనల్ హాలిడేస్ వర్తింపు, కేర్ టేకర్‌ని ఏర్పాటు చేయడం మొదలగు సమస్యల సాధన కోసం రాష్ట్ర నాయకత్వం పని చేస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు అల్లాడి సత్యనారాయణ, మామిడి వెంకటయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు యరగాని లింగయ్య, రాచూరి కృష్ణయ్య, మండన్ కిరణ్, నయీమ్, సతీష్, సలీం పాల్గొన్నారు.

# వ్యవసాయ అధికారిగా వడ్డెమాను కీర్తి



మోత్కూర్, మేజర్‌న్యూస్ : మోత్కూర్ మండల వ్యవసాయ అధికారిగా వడ్డెమాను కీర్తి మంగళవారం పదవిభాధ్యతలను చేపట్టారు. ఇక్కడ పని చేసిన వ్యవసాయ అధికారి కె.స్వప్న భూసార పరీక్ష కేంద్రం రాజేంద్రనగర్‌కి బదీలిపై పోగా ఆమె స్దానంలో భువనగిరి జిల్లా వ్యవసాయ అధికారి కార్యలయంలో సాంకేతిక వ్యవసాయ అధికారిగా పని చేస్తూ బదిలీపై ఇక్కడికి వచ్చారు.

# ప్రాణ నష్టం, ఆస్తి నష్టం సంభవించారాదు

*(మొదటిపేజీ తరువాయి)*

ట్రాన్స్‌ఫార్మర్లు, పడిపోయిన, వంగిపోయిన,,తుప్పుపట్టిన విద్యుత్ స్తంభాల వల్ల షార్ట్ సర్క్యూట్ వంటివి జరిగి ప్రమాదం సంభవించేందుకు ఆస్కారం ఉన్నందున వాటిని గుర్తించి ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని అన్నారు. పడిపోయేందుకు, పెచ్చులూడేందుకు ఆస్కారం ఉన్న పాఠశాలలు, అంగన్వాడి కేంద్రాలలో విద్యార్థులను ఉంచవద్దని, ముందే ఖాళీ చేయించి సురక్షిత గదులలో ఉంచాలని ఆదేశించారు. పొంగిపొర్లుతున్న కల్వర్టులు, వాగులు, వంకల వద్ద తక్షణమే బ్యారికేడింగ్ ,ప్రమాద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని, పొంగిపొర్లుతున్న కల్వర్టులను, వాగులను ఎవరు దాటే ప్రయత్నం చేయకుండా నిలువరించాలని చెప్పారు. అలాగే వర్షం వల్ల దెబ్బ తినేందుకు ,తెగిపోయేందుకు ఆస్కారం ఉన్న పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి రహదారులను,చెరువులు,కుంటలను గుర్తించి ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు. వర్షాల కారణంగా తాగునీరు కలుషితం కాకుండా, పైప్ లైన్ లీకేజీలు ఉంటే అరికట్టాలని, ఎక్కడ నీరు కలుషితం కాకుండా చూడాలన్నారు. మున్సిపల్ కమిషనర్లు,ఎంపీడీవోలు వెంటనే పంచాయతీరాజ్, ఆర్ అండ్‌బి, వ్యవసాయ ,విద్యుత్తు, నీటిపారుదల, తాగునీటి సరఫరా శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించాలని, వర్షాలకు సంబంధించి చేపట్టబోయే చర్యలపై కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని చెప్పారు. పారిశుధ్య కార్యక్రమాల్లో భాగంగా గురువారం నాటికి జ్వర సర్వే పూర్తిచేయాలని,మరో వారం రోజుల పాటు ఈ విషయం అనుసరించాలని, వచ్చే శుక్రవారం ఈ అంశంపై ప్రత్యేకించి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించనున్నట్లు చెప్పారు. వన మహోత్సవం కింద వారంలోపు ఆయా శాఖలకు జిల్లా వ్యాప్తంగా ఇచ్చిన మొక్కలు నాటే లక్ష్యాలను పూర్తి చేయాలని ఆదేశించారు. సంపద వనాలు, పల్లె ప్రకృతి వనాలు, రహదారులకిరువైపుల, అన్ని ప్రభుత్వ సంస్థల్లో మొక్కలు నాటాలన్నారు. హెచ్ఎండిఏ నుండి లక్ష ఆరువేల పొడవాటి మొక్కలు తెప్పిస్తున్నందున పెద్ద మొక్కలే నాటాలని, అన్నిచోట్ల తప్పనిసరిగా మొక్కలు ఉండాలని, నాటిన మొక్కల పై నెలాఖరుకు ఆడిట్ బృందాలతో ఆడిట్ నిర్వహిస్తామని,ఎక్కడైనా మొక్కలు లేనట్లయితే మున్సిపల్ కమిషనర్లు,ఎంపీడీవోలపై చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. రుణమాఫీకి సంబంధించి అన్ని మండలాలలో ఫిర్యాదులు లేకుండా చూడాలని,వచ్చిన ఫిర్యాదులన్నింటిని పరిష్కరించి రైతులకు రుణమాఫీ అయ్యేలా చూడాలని చెప్పారు. ఎల్‌ఆర్ఎస్ దరఖాస్తుల పరిష్కారం వేగవంతం చేయాలన్నారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి.పూర్ణ చంద్ర, డిఆర్‌డిఓ శేఖర్ రెడ్డి, డిపిఓ మురళి, నల్గొండ మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్ తదితరులు మాట్లాడగా, ఈ టెలి కాన్ఫరెన్స్ కు మండలాల ప్రత్యేక అధికారులు,ఆర్ డి ఓ లు,మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, ఎం పి ఓ లు, ఏ పి ఓ లు, తదితరులు హాజరయ్యారు.

# ఫోటోగ్రాఫర్ సంఘం మండల అధ్యక్షుడిగా పబ్బాల బాలరాజు



బీబీనగర్,మేజర్,న్యూస్ః మండలకేంద్రంలోని ఫోటోగ్రాఫర్ అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ నూతన కమిటీని మంగళవారం జిల్లా అధ్యక్షులు భీమిడి మాధవరెడ్డి అధ్యక్షతన ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో పబ్బాల బాలరాజును ఫోటోగ్రాఫర్ సంఘం మండల అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా యాస నరసింహ రెడ్డి,గౌరవ సలహాదారులుగా మొరిగాడి శ్రీనివాస్ గౌడ్,నెల్లుట్ల బాలకృష్ణ,ఉపాధ్యక్షులుగా పొట్ట మనోహర్,తానేటి ప్రసన్నకుమార్,ప్రధాన కార్యదర్శిగా యంజాల రాజు,కోశాధికారిగా ఎలిమినేటి శ్రీకాంత్ రెడ్డి,ప్రచార కమిటీ ప్రధాన కార్యదర్శి తెల్జూరి సురేష్,కార్యదవర్గ సభ్యులు దేవరుప్పల దశరథ,నోముల నవీన్,తీరందాస్ శివ,పబ్బాల కృష్ణ,మన్నె లింగస్వామి,జొన్నవాడ ప్రణీత్ రెడ్డిలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మాధవరెడ్డి మాట్లాడుతూ అసోషియేషన్ సభ్యులు అందరూ కూడా సమన్వయంతో పని చేసి సంఘాన్ని బలోపేతం చేయాలని అన్నారు.

# భీమలింగం వంతెన పై రాకపోకలు నిలిపివేత




వలిగొండ, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని సంగెం బొల్లేపల్లి మధ్య ఉన్న భీమలింగం వంతెన పై రాకపోకలు నిలిపివేశారు. సోమవారం రాత్రి హైదరాబా దులో ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షానికి మూసినది ఉప్పొంగి ప్రవహించడంతో బీమాలింగం బ్రిడ్జి పై నుండి నీరు ప్రవహించడంతో రాకపోకలు నిలిపివేస్తున్నట్లు స్థానిక ఎస్ఐ డి.మహేందర్ తెలిపారు. మంగళవారం ఆయన భీమలింగం బ్రిడ్జిని పరిశీలించి భారీ క్రేన్లను ఏర్పాటు చేసి వరద ఉధృతి తగ్గేవరకు రాకపోకలు నిలిపి వేస్తున్నట్లు పరిసర ప్రాంత ప్రజలకు తెలియజేశారు. పంచాయతీ రాకుండా ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

# గుండెపోటుతో యువకుడు మృతి



చండూర్ మేజర్ న్యూస్ః గుండెపోటుతో యువకుడు మృతి చెందిన సంఘటన మంగళవారం మండల పరిధిలోని ఇడికూడ గ్రామంలో చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన ఇరిగి కృష్ణ కుమార్(34) మర్రిగూడ మండలంలోని భీమనపల్లి గ్రామానికి శుభకార్యం నిమిత్తం వెళ్లాడు. మంగళవారం ఉదయం కడుపులో నొప్పిగా ఉందని కుటుంబ సభ్యులకు తెలిపారు. సుమారు పన్నెండు గంటల సమయంలో నొప్పి తీవ్ర మవటంతో కుటుంబ సభ్యులు చండూరులోని ఆసుపత్రికి తరలించగా అప్పటికే మరణించినట్లు వైద్యులు ధృవీకరించారు. మృతునికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. యువకుని మృతితో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# పత్తి పంటలో సస్యరక్షణ చర్యలు చేపట్టి అధిక దిగుబడులు సాధించాలి

### వ్యవసాయ విస్తరణ అధికారి మాధగోని నరసింహ గౌడ్



మునుగోడు, మేజర్‌న్యూస్ : పత్తి పంటలో సస్యరక్షణ చర్యలు చేపట్టి అధిక దిగుబడులు సాధించాలి అని వ్యవసాయ విస్తరణ అధికారి మాధగోని నరసింహ గౌడ్ అన్నారు. మంగళవారం మండలంలోని పులుపల్పుల క్లస్టర్ పరిధిలోని జమస్తాన్ పల్లి గ్రామంలో పత్తి పంట లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ప్రస్తుత వానాకాలంలో సాగు చేసిన పత్తి పంటలో చేపట్టవలసిన యజమాన్య పద్ధతుల పై ఎరువుల యాజమాన్యం పై రైతులకు అవగాహన కల్పించినారు. ఈ కార్యక్రమంలో రైతులు మంగ దొడ్ల నరసింహ, ముంత అంజయ్య, ముంత నరసింహ, ముంత యాదయ్య, పగిళ్ల సత్తయ్య సైదులు, పంతంగి కలమ్మ, పగిళ్ల యాదమ్మ, మంగ దొడ్ల రాధ తదితరులు పాల్గొన్నారు.

# నేడు బంద్ విజయవంతం చేయాలి

### ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సంఘం



చండూర్ మేజర్ న్యూస్ః ఆగస్టు 21న ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యంలో భారత్ బంద్‌ను జయప్రదం చేయాలని మాల మహానాడు జిల్లా నాయకులు కాశమల్ల అనిల్ కుమార్ అన్నారు. మంగళవారం చండూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అన్నదమ్ముల కలిసి ఉన్న దళితులను వారి స్వార్ధ రాజకీయ ఓట్ల కోసం వర్గీకరణ పేరుతో విభజన చేయాలని రాష్ట్ర ప్రభుత్వం వివక్ష చూపిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సుప్రీంకోర్టు ద్వారా తీర్పు ఇచ్చేలా చేసిన దుర్మార్గులకు కనువిప్పు కలిగేలా, సుప్రీంకోర్టు తను చేసిన తప్పు తెలుసుకొని ఇచ్చిన తీర్పును వెనక్కి తీసుకోవాలని ఆయన అన్నారు. లేనియెడల దేశవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు. నేడు బందుకు అన్ని వర్గాల ప్రజలు, వ్యాపార సంస్థలు, విద్యాసంస్థలు మద్దతు తెలిపి విజయవంతం చేయాలని అయన కోరారు. ఈ కార్యక్రమంలో సైదులు, కర్ణాకర్, వెంకన్న, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

బీబీనగర్, మేజర్‌న్యూస్ ః రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు మృతి చెందిన సంఘటన మంగళవారం ఉదయం మండలకేంద్రంలో చోటు చేసుకుంది. ఎస్సై రమేష్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని రహీంఖాన్‌గూడెం గ్రామానికి చెందిన సాయి కిరణ్ నాయక్(19) మంగళవారం ఎపీ 29 5521 అనే తన బైక్‌పై సొంత పనుల నిమితం బీబీనగర్‌కు వచ్చి పని ముగించుకొని తిరిగి వెళుతుండగా మార్గమధ్యలో భారత్ గ్యాస్ ఆఫీస్ దాటుతున్న క్రమంలో ఎదురుగా టీఎస్30కే2820 అనే పల్సర్ బైక్‌పై వస్తున్న వ్యక్తి అజాగ్రత్తగా నడుపుకుంటూ వచ్చి సాయికిరణ్ బైక్‌ను ఢీ కొట్టడంతో తలకి బలమైన గాయం కావడంతో సాయికిరణ్ అక్కడికక్కడే మృతి చెందారు. స్థానికులు భువనగిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా సాయికిరణ్ అప్పటికే మరణించినట్లు డాక్టర్లు నిర్ధారించారు. ఈ మేరకు కే సు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రమేష్ తెలిపారు.

# ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ఘన సన్మానం

*నల్గొండ జిల్లా బ్యూరో*

నూతనంగా గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులుగా ప్రమోషన్ పొందిన ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయులకు 2023-24 విద్యా సంవత్సరం పదవ తరగతి ఫలితాల్లో 10 జిపిఎ సాధించిన విద్యార్ధులకు ఘన సన్మానం ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం నల్గొండ జిల్లా శాఖ ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ భవన్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా విద్యాశాఖ అధికారి బొల్లారం భిక్షపతి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగిస్తూ విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు తొంట సత్యనారాయణ, నల్గొండ జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అరెకంటి వెంకటయ్య, నూనె విష్ణు, ఉపాధ్యక్షుడు శ్రీపతి యాదయ్య, కార్యదర్శి శ్రవణ్ కుమార్, మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు విజయకల్పన, జిల్లా శాఖ మాజీ అధ్యక్షులు శ్రీ రాజారాం, గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ ప్రధాన కార్యదర్శి యానాల ప్రభాకర్ రెడ్డి, నూనె జైపాల్, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్ధులు పాల్గొన్నారు.



# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత



శాలిగౌరారం, మేజర్‌న్యూస్ ః మండలంలోని ఊట్కూరు, అడ్లూర్, కొత్తపల్లి గ్రామాలకు చెందిన నేరటి సతీష్, కడపమంచి చిన్న వెంకన్న పలువురికి నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సహకారంతో సీఎంఆర్ఎఫ్ సహాయనిధి నుండి మంజూరైన చెక్కులను కాంగ్రెస్ సీనియర్ నాయకులు నకిరేకంటి నరేందర్ ఆధ్వర్యంలో లబ్దిదారులకు అందజేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో నల్గొండ కాంగ్రెస్ యువజన నాయకులు షేక్ జహంగీర్, రవితేజ, వానరాశి నారాయణ, సతీష్ పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన దూదిమెట్ల బాలరాజు యాదవ్



బీబీనగర్,మేజర్,న్యూస్ః మండలంలోని కొండమడుగు గ్రామానికి చెందిన కురుమ సంఘం అధ్యక్షులు మిర్యాల మైసయ్య కుమారుడి వివాహ అనంతరం మంగళవారం వారిస్వగృహానికి తెలంగాణ రాష్ట్ర మాజీ గొర్రెల మేకల అభివృద్ధి సంస్థ చైర్మన్ దూదిమెట్ల బాలరాజు యాదవ్ విచ్చేసి నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కడెం చంద్రశేఖర్, భువనగిరి మార్కెట్ కమిటి మాజీ డైరెక్టర్ చీర ఐలయ్య, కడెం సాయలు, దేవస్థాన కమిటి చైర్మన్ గాండ్ల బాలరాజు, కడెం పాండురంగం, గాండ్ల రవి, కుతడి యాదగిరి, ఎండి మున్నా, శ్రీకాంత్, మహేష్, భానుచందర్, శివకుమార్, పచ్చిమట్ల వంశీ గౌడ్, రాము, రాజేష్, ప్రవీన్ పాల్గొన్నారు.

# "హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటి" ఆద్వర్యంలో దుప్పట్ల పంపిణి




భువనగిరి, మేజర్‌న్యూస్ ః "హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటి"చైర్మన్ సీనియర్ జర్నలిస్టు చిన్నాబత్తిని మత్యాస్ ఆధ్వర్యంలో మంగళశారం హైద్రాబాద్‌లోని సెయింట్ అంతోని వారి చర్చి దగ్గర నీరుపేదలకు తన వంతుగా దుప్పట్లను అందజేసారు. ఈ సందర్భంగా మాటలాడుతు తమ సొసైటి ద్వార గతంలో అనేక సేవా కార్యక్రమములను నిర్వహించడం జరిగినదని అందులో భాగంగా ఈ కార్యక్రమమును నిర్వహించినట్టు తెల్పారు. అదేవిదంగా రాబోయో రోజులలో నీరుపేద విద్యార్దులకు ఆర్దిక సహయం అందించడం, ఒంటరి మహిళలకు కుట్టు మీషన్లు అందించడం చేపట్టబోతున్నామని తెల్పారు. ఈ కార్యక్రమములో సొసైటి సభ్యులు చిన్నాబత్తిని ఉదయ్ కుమార్ తదితరులు పాల్గోన్నారు.

### టీచర్లు లేక ప్రాథమికోన్నత పాఠశాల

# విద్యార్థులకు తీవ్ర అంతరాయం

## ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేస్తాం

### తక్కలపల్లి గ్రామ ప్రజలు




చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండలం తక్కేళ్లపల్లి మండల ప్రాథమికోన్నత పాఠశాలలో 1వ తరగతి నుండి 7వ తరగతి వరకు 31మంది విద్యార్థులకు ప్రభుత్వం 4మంది ఉపాధ్యాయులను కేటాయించగా, ఒకరు ఈ నెల 30న రిటైడ్ మెంట్ అవుతున్నారని, లాంగ్ లివ్‌లో వుండగా, మరొక ఎస్జిటి టీచర్‌ను కేవలం ఉపాధ్యాయుల జీతాలు చేయడం కోసం కాంప్లెక్స్ హెడ్మాస్టర్ విటి.నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు పంపడంతో పిల్లలకు బోధనలలో తీవ్ర అంతరాయం కలుగు తుందని, గ్రామస్థులు, పిల్లల తల్లీ తండ్రులు మంగ ళవారం పాఠశాలా ముందు నిరసన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా జిల్లా విద్యా శాఖధికారులు స్పందించి మా పాఠశాలకు ప్రభుత్వం కేటాయించిన 4మంది ఉపాధ్యాయులను మా పాఠశా లలోనే వుండేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. లేని యెడల బాలల హక్కుల రక్షణ చట్టం, మానవ హక్కుల చట్టంలో సంబంధిత అధికారులు కాంప్లెక్స్ హెడ్మాస్టర్, ఎంఈఓ, డీఈవోల పై పిర్యాదు చేస్తామని హెచ్చరించారు.

# సెప్టెంబర్ 1న చైతన్య యాత్రను

## జయప్రదం చేయండి

### తెలంగాణ ఉద్యమకారుల ఫోరం

### సంగిశెట్టి క్రిస్టఫర్





వలిగొండ, మేజర్‌న్యూస్ : తెలంగాణ ఉద్యమ కారుల హామీలను నెరవేర్చాలని సెప్టెంబర్ 1న భువ నగిరిలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం చైతన్య యాత్రను జయ ప్రదం చేయాలని ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టఫర్ అన్నారు. మంగళవారం సమావే శంలో మాట్లాడుతూ చైతన్య యాత్రకు రాష్ట్ర కమిటీ అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ర్యాలీ ఉంటుందని ర్యాలీని జయ ప్రదం చేయడానికి ప్రతి ఉద్యమ కారుడు సిద్ధంగా ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్ర మంలో కదిలేని స్వామి నియోజకవర్గ అధ్యక్షులు జోగు అంజయ్య మహిళా కమిటీ అధ్యక్షురాలు గంధమల్ల మల్లమ్మ జిల్లా ఉపాధ్యక్షులు మంటి రమేష్, సీనియర్ నాయకులు శీలం స్వామి, జిల్లా నాయకులు మల్లం వెంకటేశం, చౌటుప్పల్ మండల అధ్యక్షులు గట్టు సుధాకర్ రామన్నపేట మండల అధ్యక్షులు నోముల శంకర్ బీబీనగర్ మండల అధ్యక్షులు ధారావత్ చంద్రభాను, బొడ్డుపల్లి లింగయ్య ఇమామ్, చౌటుప్పల్ శ్రీనివాస్, గంగదారి సత్తయ్య, శిల్పంగి గణేష్, మంటి లింగయ్య, పబ్బు లక్ష్మయ్య, బాబు పాల్గొన్నారు.

# కుంగ్ ఫు కరాటేలో బంగారు పతకం



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : 3వ జాతీయ స్థాయి కుంగ్ ఫు అండ్ కరాటే పోటీలు చరణ్ సెల్ఫ్ డిఫెన్స్ అకాడమీ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో జరిగాయి. ఈ పోటీలలో ఆలేరు పట్టణానికి చెందిన విద్యార్థిని విద్యార్థులు పాల్గొని తమ అత్యున్నత ప్రతిభ కనబరిచారు. స్పారింగ్, కటాస్ విభాగంలో పాల్గొని గోల్డ్ మెడల్, సిల్వర్ మెడల్ బ్రాస్ మెడల్స్ సాధించినట్లు టైగర్స్ కుంగ్ ఫు అకాడమీ రాష్ట్ర కార్యదర్శి మాస్టర్ ఎం.శ్రీనివాస్ తెలిపారు. సీనియర్ స్పారింగ్ విభాగంలో చెక్క సంజయ్ మొదటి బహుమతిగా గోల్ మెడల్ సబ్ జూనియర్ స్పారింగ్ విభాగంలో ఎం.డి ముజామిల్, ప్రణీత్ కుమార్, అభిరాజ్ గోల్, సిల్వర్ మెడల్ సాధించారని చీఫ్ ఇన్ స్ట్రక్చర్ దొడ్డి శ్రీను తెలియజేశారు. జాతీయ స్థాయి కుంగ్ ఫు అండ్ కరాటే పోటీలలో పాల్గొనేలా శిక్షణ ఇచ్చినటువంటి దొడ్డి శ్రీనుని విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు.

# చెట్లను నరికిన పల్లె ప్రకృతి వనం పరిశీలన

## డిఆర్డిఏ దేవరకొండ క్లస్టర్ ఏపీడి బాలకృష్ణ



చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండలం మల్లారెడ్డిపల్లి గ్రామంలోని పల్లె ప్రకృతి వనంలో సోమవారం గుర్తు తెలియని దుండగులు చెట్లు నరికి తరలించిన విషయం ప్రజలకు విధితమే. ఈ నేపథ్యంలో పలు పత్రికలలో "పల్లె ప్రకృతి వనంలో చెట్లు నరికివేత" అనే శీర్షికతో వచ్చిన సమాచారాన్ని మండల అధికారుల ఫిర్యాదును అందుకున్న నల్గొం డ జిల్లా డిఆర్డిఏ దేవరకొండ క్లస్టర్ ఏపీ డి.బాలకృష్ణ మంగళవారం ఎంపీడీవో సుజాతతో కలిసి పల్లె ప్రకృతివనాన్ని పంచనామా నిర్వహించారు. పల్లె ప్రకృతి వనంలో 3000 మొక్కలను సంరక్షించారని, వాటి గురించి ఎంపీఓ, ఏపీఓలను అడిగి తెలుసు కున్నారు. అందులో 85 ఏపుగా ఎదిగిన చెట్లను నరికి తరలించక పోయారని తేల్చేశారు. నరికిన చెట్ల విలువ 9,540 విలువ ఉంటుందని నిర్ధారించారు. పల్లె ప్రకృతి వనం మొదలుపెట్టిన నుండి ఇప్పటివరకు అయినటువంటి వ్యయం తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం జరిగిన సంఘటనపై వాటి వివరాలను సేకరించి పూర్తి నివేదిక నల్గొండ డిఆర్డిఏ పిడి శేఖర్ రెడ్డికి తెలియజేయడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ పల్లె ప్రకృతి వనంలోని చెట్లను నరికి తరలించిన వారిని త్వరలో గుర్తించి వారిపై శాఖ పరమైన చర్యలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సుజాత, ఎంపీఓ ప్రవీణ్ శ్రీధర్, ఏపీవో శౌరి రెడ్డి, టెక్నికల్ అసిస్టెంట్ ఫకీర, పంచాయతీ సెక్రెటరీ ఓర్సు సత్యనారాయణ, ఫీల్డ్ అసిస్టెంట్ వెంకటయ్య, గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

# అత్యాచారం చేసి హత్య చేసిన నిందితులను శిక్షించాలి

## ప్రగతి మహిళా మండలి అధ్యక్షురాలు నూనె సులోచన






కోదాడ, మేజర్‌న్యూస్ : కలకత్తాలో మహిళా డాక్టర్ మేమిత పై హత్యాచారం చేసి హత్య చేసిన నిందితులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని కోదాడ మహిళా మండలి అధ్యక్షురాలు నూనె సులోచన ఆధ్వర్యంల రాత్రి స్థానిక రామాలయం నుండి బస్టాండు ఎదురుగా గల గాంధీ విగ్రహం వరకు కొవ్వొత్తులతో మహిళలు పెద్ద ఎత్తున నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం మహిళా డాక్టర్ చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నూనె సులోచన మాట్లాడు డాక్టర్లు దేవుళ్ళతో సమానమని, వైద్యో నారాయణ హరి అన్న పదాన్ని మరచి పోయి ఒక వైద్యురాలు పై సభ్య సమాజం తలదించుకునేలా దాడి చేసి అత్యాచారం చేయడం చాలా విషాదకరమని ఆవేదన వ్యక్తం చేశారు. పశ్చిమ బెంగాల్ రాష్ట్రానికి మమతా బెనర్జీ ఒక మహిళ అయి ఉండి,ఒక మహిళా డాక్టర్ ని అత్యంత క్రూరంగా అత్యాచారం చేసి హత్య చేసిన తీరు చూస్తే రాష్ట్రంలో మహిళలకు లేదని, శాంతిభద్రతలు లోపించినట్టు స్పష్టంగా కనిపిస్తుందన్నారు. సంఘటన జరిగి వారం రోజులు అయినా ఇప్పటివరకు దోషుల్ని గుర్తించి అరెస్టు చేయడం గాని, శిక్షించడం గాని జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి మానవ మృగాలను నరరూప రాక్షసులను కఠినంగా శిక్షించాలని ఇలాంటి సంఘటనలు జరగడం వలన భవిష్యత్తులో డాక్టర్ చదవడానికి మహిళలు ఎవరు ముందుకు రారని అన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం అవ్వకుండా కేంద్ర ప్రభుత్వాలు కొత్త చట్టాలు ఏర్పరచి దోషులను ఉరి తీయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మేదర లలిత, మాజీ కౌన్సిలర్ పాలూరి ఈశ్వరి, రామ్ శెట్టి కృష్ణవేణి ,మాతంగి శైలజ, ఎం.దేవి, గురు లక్ష్మి, ప్రమీల, లక్ష్మి, శెట్టి శిరీష, రామ్ శెట్టి ప్రమీల, కోట గురులక్ష్మి, సుంకర సూర్య కళ, ఖాజాబీ, కళావతి, సంధ్య, అన్నపూర్ణ, సత్యవతి పాల్గొన్నారు.

# ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి



భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : భారత రత్న మాజీ ప్రధాని సర్గీయ రాజీవ్ గాంధీ జయంతిని పట్టణ యువజన కాంగ్రెస్, పట్టణ ఎన్.యస్.యు.ఐ ఆధ్వ ర్యంలో మంగళవారము భూదాన్‌పోచంపల్లి పురపాలక కేంద్రంలోని నేతాజీ చౌరస్తా లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టన యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సీత సుధాకర్, ప్రధాన కార్యదర్శి జినుకల జయసూర్య, ఎన్ఎస్‌యుఐ పట్టణ అధ్యక్షులు కుక్క అరుణ్, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గునిగంటి వెంక టేశ్, ప్రధాన కార్యదర్శి కుక్క కుమార్, వంగూరి పాండు, సుధాకర్ రెడ్డి, మందుల యాదగిరి, గుండు నవీన్ కుమార్, చేరాల సుధీర్, రుద్ర చంద్ర ప్రకాశ్, గంగాదేవి మహేష్, చెరల మహేందర్, కర్నాటి గణేష్,కస్తూరి భాస్కర్, శెట్టి మని, పెంట నవీన్, తంతరపల్లి భాను, కుక్క వంశి, సీత భాను తదితరులు పాల్గొన్నారు.

**నల్గొండ టౌన్ :** భారత మాజీ ప్రధాని, దివంగత నేత రాజీవ్ గాంధీ జయంతిని



మంగళవారం నల్గొండ జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. హైదరాబాద్ రోడ్‌లోని రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సంద ర్భంగా డిసిసి అధ్యక్షులు కేతావత్ శంకర్ నాయక్ మాట్లాడుతూ దేశానికి సుస్థిరత పాలన, సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించిన ఘనత రాజీవ్ గాంధీకే దక్కుతుందన్నారు. దేశ ప్రజల సంక్షేమం కోసం రాజీవ్ గాంధీ ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేశాడని అన్నారు. రాజీవ్ గాంధీ ఆశయ సాధన కోసం పార్టీ శ్రేణులంతా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాసరెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, డిసిసిబి డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, మాజీ జెడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య, పలువురు కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**రామన్నపేట :** భారత మాజీ ప్రధాని భారత రత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు మండల కేంద్రంలోని రాహదారి బంగ్లాలో పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సింగిల్విండో చైర్మన్ నంద్యాల బిక్షం రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు జింకల ప్రభాకర్, గోదాస్ పృథ్వీరాజ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మొహమ్మద్ జమీరుద్దీన్, జెల్ల వెంకటేశం, ఎండీ అక్రమ్, ఎండీ నసార్, సాల్వేర్ లింగం, కోట సుధాకర్, గురుకు శివ, ఎండి బషీర్ దౌల, చొల్లేటి పాండురంగ చారి, కంచి మల్లేష్, లవణం సాయి, గోదాసు శీను, సైదులు, కక్కిరేణీ రవీందర్ పాల్గొన్నారు.



**వెల్లంకిలో :** మండలంలోని వెల్లంకి గ్రామంలో భారత మాజీ ప్రధాని భారత రత్న



స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డిసిసి మాజీ కార్యదర్శి ఎంపిటిసి తాటిపాముల శేఖర్ గౌడ్, మాజీ ఎంపీటీసీ తిమ్మాపురం మహేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఐటిపాముల పెద్దులు, మాజీ సర్పంచులు పున్న నరసింహ, తాళ్ళపల్లి సత్తిరెడ్డి, తాటిపాముల కిరణం, తాటిపాము లింగస్వామి, గంజి నరసింహ, నరేష్, మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు పోచబోయిన పరమేశ, పోచబోయిన సైదులు, మిర్యాల నరేష్, గంజి చక్రపాణి, పోశబోయిన స్వామి, వనం పురుషోత్తం, తదితరులు పాల్గొన్నారు.

**మునుగోడు :** దేశానికి ఐటీ, టెలి కమ్యూనికేషన్ రంగాన్ని పరిచయం చేసిన



మహనీయుడు స్వర్గీయ రాజీవ్ గాంధీ అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బీమనపల్లి సైదులు అన్నారు.స్వర్గీయ రాజీవ్ గాంధీ 80వ జయంతి వేడుకలను మంగళవారం మునుగోడు ఎంఎల్ఏ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన రాజీవ్ గాంధీ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళు లర్పించారు.అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ నూతన సాంకేతికతను దేశానికి పరిచయం చేసి దేశ ప్రజలకు, యువతకు మార్గదర్శకుడిగా నిలిచారన్నా రు. 21 యేండ్లుగా ఉన్న ఓటు హక్కు అర్హతను 18 యేండ్లకు తగ్గించి ఈ దేశ ప్రజాస్వామ్యంలో యువతకు భాగస్వామ్యం కల్పించారని ఆయన సేవలను కొని యాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు దోటి నారాయణ, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఆరేళ్ల సైదులు, తాజా మాజీ సర్పం చులు తాటికొండ సైదులు, నకరికంటి యాదయ్య, నడింపల్లి యాదగిరి, మాదగొని రాజేష్ గౌడ్, కుంభం చెన్నారెడ్డి, మేడి యాదయ్య, మల్లయ్య, బోళ్ళం మహేష్ యాదవ్, వెంకన్న, పల్లెబోయిన సైదులు, జంగిలి నాగరాజు యాదవ్, ముంత హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

**వలిగొండ :** మండల కేంద్రంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 80వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివా ళులర్పించారు అనంతరం కాంగ్రెస్ మండల పట్టణ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి కంకల కిష్టయ్య మాట్లాడుతూ భారతదేశానికి ప్రధానిగా ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకొచ్చి బడుగు బలహీన వర్గాలకు పెద్ద పీట వేయడం జరిగిందన్నారు. ఆయన ఆశయాల కొరకు ప్రతి ఒక్కరూ పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పబ్బు ఉపేందర్ బోస్ నాయకులు తుమ్మల యుగేందర్ రెడ్డి బెలిదే నాగేశ్వర్ చిలుగూరి సత్తిరెడ్డి బత్తిని సహదేవ్ కాసుల వెంకన్న పబ్బు సురేందర్ ఈతప రాములు గంజి నారాయణ, ఎమ్మే లింగస్వామి, బత్తిని నాగేష్, మైసొల్ల ప్రవీణ్, బత్తిని వరుణ్, ఆదిమూలం సోమేష్, నువ్వుల శ్రీను, కుందారపు శివ, నరేందర్ రెడ్డి వివిధ గ్రామాల నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



**మర్రిగూడ :** స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను ఘనంగా



నిర్వహించారు. మండల కేంద్రంలో ఉన్న ఆయన విగ్రహానికి కాంగ్రెస్ శ్రేణులు పూలమాల అర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాందాస్ శ్రీనివాస్, మాజీ జెడ్పిటిసి మేతరి యాదయ్య, మాజీ ఎంపిటిసి వెంకటంపేట బాల య్య, మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు, జమ్ముల వెంకటేష్ గౌడ్, ఎలిమినేటి సత్తిరెడ్డి, ఈద రాములు, పల్లె మల్లేష్, పంతంగి సుధాకర్, వెంకటంపేట చంద్రయ్య, గొట్టిముక్కుల దేవందర్, పాక్స్ డైరెక్టర్ పగడాల లింగయ్య, పగడాల యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

**భువనగిరి (తుర్కపల్లి) :** మాజీ ప్రదాని రాజీవ్ గాంధీ 80వ జయంతి సందర్బంగా



మండల కేంద్రంలోని తల్లి తెలంగాణ విగ్రహం వద్ద మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ చాడా భాస్కర్ రెడ్డి ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెల్పారు. అనంతరం మాటలాడుతు రాజీవ్ గాంధీ అతి చిన్న వయస్సులోని భారతదేశ ప్రదాని అయినారు అని తెల్పారు. అయన హయంలో దేశానికి టెలికాం రంగంను పరిచయం చేసి యువకులకు ఉద్యోగ కల్పనకు కృషి చేసిన మహనీయుడు అని తెల్పారు. వీరు చేసిప సేవలు మరువలేనివి అని కొనియాడి నారు. ఈ కార్యక్రమములో జిల్లా కాంగ్రెస్ ప్రదాన కార్యదర్శి కొమ్మిశెట్టి నర్సింహు లు, మాజీ సర్పంచ్ ధనావత్ మోహన్ బాబు,మాజీ సర్పంచ్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి,టౌన్ ప్రెసిడెంట్ బోరెడ్డి మహిపాల్ రెడ్డి, నాయకులు పాల్గోన్నారు.

**ఆత్మకూర్(ఎం) :** దివంగత మాజీ ప్రదాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకల



సందర్బంగా మండల కేంద్రంలోని రాజీవ్ గాంధీ విగ్రహన్నికి మండల కాంగ్రేస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మీరెడ్డి పూలమాల వేసి ఘనంగా నివాళ్లులు అర్పించారు. ఈ సందర్బంగా మాటలాడుతు టెలికాం రంగంను దేశాన్నికి తీసుకువచ్చిన నాయకుడు అని, ఆనాడే యువత ఉద్యోగ కల్పనకు ఎంతగానో కృషి చేసారని తెల్పారు. అయన ఆశయాలను నేటి యువతరం ముందుకు తీసుకుపోవాలని కోరారు. ఈ కార్యక్రమ ములో పాక్స్ చైర్మన్ జిల్లాల శేఖర్‌రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ ప్రదాన కార్యదర్శి కందడి అనంత రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్దులు గౌడ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోతగాని మల్లేషం, మాజీ సర్పంచ్ జన్నాయికోడే నగేష్, నోముల వెంకట్‌రెడ్డి, హనుమంత గౌడ్, శ్రీశైల్యం గౌడ్, బత్తిని ఉప్పలయ్య పాల్గోన్నారు.

**పెన్‌పహాడ్ :** పేదల పెన్నిధి మహానేత మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ అని కాంగ్రెస్ మండల ప్రధాన కార్య దర్శి ఆర్తి కేశవులు, మండల నాయకులు దొంగరి సైదులు అన్నారు. మండల పరిధిలోని దూపహాడ్ గ్రామంలో మంగళ వారం రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి మాట్లాడారు. రాజీవ్ గాంధీ హయాంలో యువతకు టెక్నాలజీని ప్రవేశపెట్టి ఉద్యోగావకాశాలు కల్పించిన మహానేత రాజీవ్ అని కొనియాడారు. పేదలకు, బడుగు బలహీన వర్గాలకు అనేక సంక్షేమ పథకాలు అందించారని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పెదపొలు వెంకటేశ్వర్లు, బిట్టు భాస్కర్, పెదపోలు సునీల్, చింతమళ్ళ నవీన్, ఉదయ్, కిరణ్, శ్రీను, ఉపేందర్, సత్యం, ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.



# తిరుమల వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే



భువనగిరి(ఆలేరు), మేజర్‌న్యూస్ : ఆలేరు మాజీ ఎమ్మెల్యే ప్రస్తుత బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు బూడిద బిక్షమయ్య కుటుంబ సమేతంగా తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని కోరుకున్నట్లు తెల్పారు.

# స్వర్ణగిరిలో శ్రీ వెంకటేశ్వర స్వామికి "తోమాల సేవ"



భువనగిరి, మేజర్‌న్యూస్ : ఉదయం 5 గంటలకు స్వర్ణగిరిలోని శ్రీ వెంకటేశ్వర స్వామిని అర్చక స్వాములు సుప్రభాత సేవ మహోత్సవాన్ని అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. అనంతరం శ్రీ మహలక్ష్మి అమ్మవారు కొలువుదీరినటువంటి 33 కోట్ల దేవతలు కొలువుదీరిన గోపృష్ట దర్శనాన్ని నిర్వహించారు. అదేవిదంగా 5:45 నిమిషాలకు శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి నిత్యారాధన పురష్కరించుకుని అర్చక స్వాములు వేద మంత్రాలతో సువర్ణ బిందె తీర్దమును బంగారపు బావి నుండి తీసుకువచ్చారు. అనంతరం ఉదయం 6 గంటలకు మాఢవీధుల ప్రదక్షణతో అర్చకులు మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య స్వామి వారికి పలురకాల పూలదండలతో"తోమాల సేవ"ను ఘనంగా నిర్వహించారు.

# ప్రదాన మంత్రి రాష్ట్రీయ బాల పురష్కార్ అవార్డులకు ధరఖాస్తులకు అహ్వానం

భువనగిరి, మేజర్‌న్యూస్ : మహిళ,శిశు సంక్షేమ శాఖ,హైద్రాబాద్ వారి ఆదేశాల మేరకు యాదాద్రిభువనగిరి జిల్లాలోని 5 సంవత్సరాల నుండి 18 సంవత్సరాల లోపు వయస్సు గల ప్రతిభావంతులైన బాలలకు, పిల్లల రక్షఖ సంరక్షణకు కృషి చేస్తున్న స్వచంద సేవా సంస్దలకు ప్రదాన మంత్రి రాష్ట్రీయ బాల పురష్కార్ అవార్డుల ప్రదానం ఇవ్వబడునని, అర్హులైన వారు https@"awards.gov.in ద్వార తేది 30.08.2024 సాయంత్రం గం.లోపు ధరఖాస్తు చేసుకోవాల్సిందిగా కోరినారు. జిల్లా సంక్షేమ అధికారి.

# శిక్షణ కార్యక్రమాలను వేసవి సెలవులలో నిర్వహించాలి

మోత్కూర్, మేజర్‌న్యూస్ : ప్రభుత్వ ఉపాధ్యాయులకు శిక్షణ తరగతులను వేసవి సెలవులలో నిర్వహించాలని పలువురు ఉపాధ్యాయులు తమ అబిప్రాయాలను తెల్పారు. స్దానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మోత్కూర్, అడ్డగూడూరు, ఆత్మకూర్(ఎం), గుండాల, మండలాలకు సంబందించిన ప్రాథమిక, ప్రాథమికోన్నత ఉపాధ్యాయులకు హరివిల్లు, జాయ్ ఫుల్ లెర్నింగ్ శిక్షణ కార్యక్రమమును పని దినాలలో నిర్వహించడం వలన విద్యార్దుల విలువైన సమయం వృదా అవుతుందని తెల్పారు. ఉపాధ్యాయులు పాఠశాలలో గాని శిక్షణ కార్యక్రమాలలో కాదని తెల్పారు. ఉపాధ్యాయులకు విద్యార్దులకు దూరం పెరుగుతుందని తెల్పారు. నాణ్యమైన విద్య కోసం ఉపాధ్యాయులు పాఠశాలలో ఉండేలా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమములో ఉపాధ్యాయులు ఆర్.రవీందర్ రెడ్డి, కట్ట రమేష్, జంపాల రాజు, డి.ఉమాదేవి, కె.రవీందర్, ఎల్లయ్య, కరుణాకర్, ప్రమీల, వీరేశం పాల్గోన్నారు.

# "శీ కృష్ణ జన్మాష్టమి"ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి

## - మల్లేష్ యాదవ్



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : విశ్వగురువు అయిన "శ్రీ కృష్ణ జన్మాష్టమి"ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని చినుకని మల్లేష్ యాదవ్ కోరారు. ఈ సందర్బంగా మున్సిపాలిటి కేంద్రంలోని మల్లిఖార్జున స్వామి దేవాలయంలో అఖిల భారత యాదవ మహసభను మండల అధ్యక్షులు చినుకని మల్లేష్ యాదవ్ ఆధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్బంగా మాటలాడుతు ఇక నుంచి అన్ని గ్రామాలలో శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించాలని కోరారు. ఈ వేడుకలను రాష్ట్ర ప్రభుత్వమే నిర్వహించాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమములో యాదవ హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు చిలుకల శ్రీనివాస్ యాదవ్, మల్లిఖార్జున స్వామి దేవాలయ అధ్యక్షులు ఆవుల ఏసు యాదవ్, యాదవ సంఘం సీనియర్ నాయకులు నల్ల పర్వతాలు, మార్గం నర్సింహ యాదవ్, తోటకూరి రాములు, నల్ల జంగయ్య, మహేష్ యాదవ్ తదితరులు పాల్గోన్నారు.

# డ్రగ్స్, సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు

## ఫోన్‌పే, గూగుల్‌పే, కైవైసీ అప్డేట్స్ అంటూ వచ్చే మెసేజ్‌లకు స్పందించకండి

## ఎస్సై సైదిరెడ్డి

చింతలపాలెం మేజర్ న్యూస్: డ్రగ్స్, సైబర్ నేరాల పట్ల విద్యార్థులు, యువత పూర్తి అవగాహన కలిగి ఉండాలని చింతలపాలెం ఎస్సై సైదిరెడ్డి అన్నారు. సూర్యాపేట జిల్లా ఎస్సీ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు చింతలపాలెం మండలం దొండపాడు గ్రామంలోని డిఏవి శ్రీ విష్ణు విద్యానికేతన్ హైస్కూల్‌లో డ్రగ్స్, సైబర్ నేరాలపై ఎస్సై సైదిరెడ్డి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కళాబృందంతో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా ఎ. సైదిరెడ్డి మాట్లాడుతూ సైబర్ నేరాలపై గంజాయి, డ్రగ్స్, మత్తు మందులు, గుట్కా వంటి చట్ట వ్యతిరేక చర్యలపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. విద్యార్థులు అంతర్జాలాన్ని విజ్ఞానం పెంపొందించుకోవడం కోసం మాత్రమే వినియోగించుకోవాలని సూచించారు. సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని, ఫోన్‌లలో ఓటిపి, పేటిఎం, గూగుల్‌పే, ఫోన్‌పే, కేవైసిలను అప్‌డేట్ చేయమని వచ్చే మెసేజ్‌లకు స్పందించకూడదన్నారు. సైబర్ నేరాలకు గురైనప్పుడు 1930 టోల్‌ఫ్రీ నంబర్‌కు డయల్ చేయాలన్నారు. వ్యక్తిగత ఫోటోలను డిపిలుగా పెట్టుకోవద్దని చెపాప్రు. గంజాయి మత్తు మందులకు సంబంధించిన సమాచారం ఎవరికైనా తెలిస్తే పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని కోరారు. అనంతరం పోలీస్ కళాబృందం వారు చక్కటి సాంస్కృతిక పాటలతో విద్యార్థిని, విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డిఏవి శ్రీ విష్ణు, విద్యానికేతన్ హైస్కూల్ ప్రిన్సిపల్ సంగీత, జువారి సిమెంట్ ఎస్ఓ రమేష్, పోలీస్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ లక్ష్మణ్, కానిస్టేబుల్ రాజీవ్, హోంగార్డు శ్రీను, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, కళాబృందం ఇంఛార్జ్ యల్లయ్య, గోపయ్య కృష్ణచారి, నాగార్జున, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# నిజాయితీ నిరూపించుకోవాలి

మిర్యాలగూడ, మేజర్‌న్యూస్ : యురేనియం తవ్వకాలపై ముఖ్యమంత్రి మూడ్రోజుల క్రితం నోరు విప్పారు. నల్లమలలోనే కాదు రాష్ట్రంలో ఎక్కడా యురేనియం తవ్వకాలకు అనుమతీయబోమని స్పష్టం చేశారు. ఈ మేరకు రాష్ట్ర ఉభయసభల్లో ఏకవాక్య తీర్మానాన్ని ఆమోదించారు. ఈ సందర్భంగా సీఎం మరో అంశాన్ని ప్రస్తావిస్తూ ప్రత్యేకరాష్ట్రం ఏర్పడ్డనాటి నుంచీ ఎవరికీ, ఏవిధమైన అనుమతులూ యివ్వలేదన్నారు. ఇక మీదట ఇవ్వబో మనీ తెలిపారు. ఆలస్యంగానైనా సీఎం స్పందించడం, ప్రభుత్వ వైఖరి చెప్పడం శుభపరిణామం. రాష్ట్రాన్ని చుట్టు ముట్టిన యురేనియం ముప్పుపై పోరు చేస్తున్న జనావళికి ఈ పరిణామాలు నైతికబలాన్నిస్తాయ నడంలో సందేహం లేదు. అదే సందర్భంలో ఇక అంతా రాష్ట్ర సర్కారే చూసుకుంటుందిలే.. అనే భ్రమలూ అక్కర్లేదని పర్యావరణ వేత్తలూ రాజకీయ విశ్లేషకులూ హెచ్చరిస్తున్నారు. అందుకని ఇప్పటికిప్పుడే ప్రభుత్వాన్ని అనుమానించలేం. కానీ ఆ వైపు సర్కారు నుంచి ఆచరణాత్మక అడుగులు అవసరం. ఈ ప్రకటనలకు మూడ్రోజుల ముందూ తర్వాతా కేంద్రం తన పని తాను చేసుకుపోతూనే ఉన్నది. 'సేవ్ నల్లమల' పేరుతో బయటా, సోషల్‌మీడియా వేదికగానూ వ్యక్తమవుతున్న నిరసనలను ఖాతరు చేయడం లేదు. అందుకు రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థలు(అటవీ, పర్యావరణ, మైనింగ్) అవసరమైన సాయం చేస్తూనే ఉన్నాయి. సమస్య రాష్ట్రమంతా రగులుతున్న ఈ దశలో ముఖ్యమంత్రికి తెలియకుండా ఈ పని జరుగుతున్నదనుకోలేం. ఉభయ సభల్లో ఏకగ్రీవ తీర్మానం చేసిన రోజు కూడా యురేనియం కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (యూసీఐఎల్) బృఎందం అధికారులు నాగర్‌కర్నూల్ సందర్శించారు. స్వయంగా యూసీఐఎల్ లోగోతో ఉన్న వాహనంలోనే ఢిల్లీ నుంచి అధికారులు ఇక్కడ కాలుమోపారు. అటకాయించి నిలదీసిన ఆందోళనకారులకు, ప్రశ్నించిన మీడియాకు మాత్రం మొక్కలు, తొక్కలకోసమొచ్చామని బుకాయించారు. ఆయుర్వేద మందుల తయారీకవసరమయ్యే మొక్కల పరిశీలన, పరిశోధనలు చేస్తున్నట్టు నమ్మబలికారు. ఆ మరుసటి రోజు కూడా ఈ ప్రాంతంలో కేంద్రానికి చెందిన ఓ హెలికాప్టర్ ఏరియల్ సర్వే చేసిందని స్థానికులు చెబుతున్నారు. వెయ్యిమీటర్ల లోతులో వేసిన బోర్ల నుంచి నీళ్లూ మట్టి నమూనాలు సేకరిస్తున్నారు. భూ సేకరణకు రహస్య సర్వేలు కొనసాగుతూనే ఉన్నాయి.

కేంద్రం నిరంకుశంగా వ్యవహరిస్తున్నదని, ఏకపక్షంగా పోతున్నదని ఐదేండ్ల పాలనలో అర్థమైంది. రాజ్యాంగ వ్యవస్థల్ని నిర్వీర్యం చేసింది. కార్పొరేట్ అనుకూల విధానాలను మరింత వేగంగా అమలు చేసింది. ఫలితంగానే దేశ ప్రజలు నేడు మాంద్యంలోకి నెట్టబడ్డారు. తాజాగా యురేనియం తవ్వకాలూ వారి ప్రయోజనాల కోసమేనని ప్రజలూ రాష్ట్ర ప్రభుత్వమూ గ్రహించాలి. భూమి లోపల ఉన్న ఈ అణుధార్మిక పదార్థం ఓసారి బయటకొస్తే సంభవించే ముప్పును ఎవ్వరూ ఆపలేరు. యురేనియం అనుభవాలను ప్రత్యక్షంగా చవిచూసిన ధనిక దేశాలు వాటి తవ్వకాల నుంచి క్రమంగా తప్పుకుంటున్నాయి. అగ్రరాజ్యం అమెరికా కూడా 1982 తర్వాత ఈ తవ్వకాలను దాదావు నిలిపేసింది. తవ్వకాలకు వ్యతిరేకంగా ఆ దేశంలో పెద్దఎత్తున ఉద్యమాలూ సాగాయి. ఈ నేపథ్యంలో ధనిక దేశాలు యురేనియంతో నడుస్తున్న అణువిద్యుత్ కేంద్రాలను మూసేశాయి. అభివృాఎద్ధి చెందుతున్న దేశాల్లో దాని వినియోగం పెంచడం ద్వారా తమ అవసరాలు తీర్చుకోవాలని భావిస్తున్నారు. బహుళజాతి సంస్థలు, బడాకార్పొరేట్ల సేవలో తరిస్తున్న మన పాలకులు అందుకు జీ హుజూర్ అంటున్నారు. మన ప్రజలను బలిపశువులను చేసి మరీ దేశ ప్రయోజనాలు తాకట్టు పెడుతున్నారు. ఇందులో మోడీ ముందున్నారు. ఆ విధానాల దుష్ఫలితాలు మనం అనుభవిస్తూనే ఉన్నాం. కేంద్రం నియంత పాలనకు బోలెడు సాక్ష్యాలు మన కండ్లముందే ఉన్నాయి. కాశ్మీర్‌లో 370 ఆర్టికల్ రద్దు చేసిన తీరు దేశ ప్రజలకు తెలుసు. ప్రజాభీష్టం మేరకే ఈ నిర్ణయం తీసుకున్నామని చెబుతూనే వేలాదిమంది సాయుధులతో ప్రజా తిరుగుబాట్లను అణిచింది. ప్రజాస్వామ్య దేశంలో సైనికపాలన సాగిస్తున్నది. ఈ ఉదంతాలు దేన్ని తెలియజేస్తున్నాయి?

రేవు నల్లమల కేంద్రంగా సాగుతున్న యురేనియం తవ్వకాల కోసమూ ఈ చర్యలకు పోదని అనుకోలేం. కాబట్టి ప్రజలూ ప్రభుత్వం అప్రమత్తం కావాలి. ఇన్నాళ్లూ బీజేపీతో ఏ బంధం కొనసాగినా ఈ విపత్కర స్థితిలో మాత్రం తమను గెలిపించిన ప్రజలు, రాష్ట్ర ప్రయోజనాలే ప్రాధాన్యం కావాలి. కేవలం ప్రకటనలతో కేంద్రం లొంగదు. ప్రత్యక్ష కార్యాచరణకు దిగాలి. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన అన్ని అనుమతులూ రద్దు చేయాలి. వెంటనే అఖిలపక్ష సమావేశం నిర్వహించాలి. సమస్య కేవలం చెంచులదో, నల్లమలవాసులదో మాత్రమే కాదు. రెండు తెలుగు రాష్ట్రాల్లోని 9కోట్ల మంది ప్రజల జీవన్మరణ సమస్య. రాష్ట్రం కేంద్ర సర్కారును ప్రత్యక్షంగా ఢకోనాలి. సుప్రీంకోర్టు తీర్పుతో 2013లో ఒడిస్సాలో 'వేదాంత' చేపట్టిన బాక్సైట్ తవ్వకాలకు వ్యతిరేకంగా సాగిన ఉద్యమానికి అక్కడి సర్కారు దిగొచ్చింది. స్వయంగా ప్రజాభిప్రాయసేకరణ జరిపింది. ఇందుకు కేసీఆర్ ప్రభుత్వమూ స్వయంగా పూనుకోవాలి. తన మాటకు కట్టుబడాలి. ఏ అనుమానాలకూ తావీయకుండా నిజాయితీ చాటుకోవాలి. అంతిమంగా ప్రజా ఉద్యమాలే పరిష్కారం. ఉభయ సభల్లో ఏకగ్రీవ తీర్మానం చేసిన రోజు కూడా యురేనియం కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (యూసీఐఎల్) బృఎందం అధికారులు నాగర్‌కర్నూల్ సందర్శించారు. స్వయంగా యూసీఐఎల్ లోగోతో ఉన్న వాహనంలోనే ఢిల్లీ నుంచి అధికారులు ఇక్కడ కాలుమోపారు. అటకాయించి నిలదీసిన ఆందోళనకారులకు, ప్రశ్నించిన మీడియాకు మాత్రం మొక్కలు, తొక్కలకోసమొచ్చామని బుకాయించారు. ఆయుర్వేద మందుల తయారీకవసరమయ్యే మొక్కల పరిశీలన, పరిశోధనలు చేస్తున్నట్టు నమ్మబలికారు. ఆ మరుసటి రోజు కూడా ఈ ప్రాంతంలో కేంద్రానికి చెందిన ఓ హెలికాప్టర్ ఏరియల్ సర్వే చేసిందని స్థానికులు చెబుతున్నారు. వెయ్యిమీటర్ల లోతులో వేసిన బోర్ల నుంచి నీళ్లూ మట్టి నమూనాలు సేకరిస్తున్నారు. భూ సేకరణకు రహస్య సర్వేలు కొనసాగుతూనే ఉన్నాయి.

# శ్రీకృష్ణ జన్మాష్టమిని తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి

### చినుకని మల్లేష్ యాదవ్



చౌటుప్పల్ మేజర్ న్యూస్: చౌటుప్పల్ మున్సిపాలిటీ కేంద్రంలోని మల్లిఖార్జున స్వామి దేవాలయం నందు అఖిల భారత యాదవ మహాసభ చౌటుప్పల్ మండలం అధ్యక్షులు చినుకని మల్లేష్ యాదవ్ అధ్యక్షతన జరిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలలో శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలను ప్రభుత్వమే నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యాదవులు అధిక సంఖ్యలో పాల్గొనాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో యాదవ హక్కుల పోరాట సమితి ఉపాధ్యాక్షులు చిలుకల శ్రీనివాస్ యాదవ్, మల్లిఖార్జున్ స్వామి దేవాలయ అధ్యక్షులు ఆవుల ఏసు యాదవ్, మాదవ సంఘం సీనియర్‌నాయకులు నల్ల పర్వతాలు యాదవ్, ప్రధాన కార్యదర్శులు గంగనబోయిన వెంకటేష్ యాదవ్, మార్గం నర్సింహా యాదవ్, నాయకులు మెండే బుచ్చయ్య యాదవ్, నల్ల గణేష్ యాదవ్, గుణమోని లింగస్వామి యాదవ్, తోటకూరి రాములు యాదవ్, మహేష్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ అధికారులతో ఎమ్మెల్యే సమావేశం

### వర్షాకాలంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచనలు



మిర్యాలగూడ టౌన్ మేజర్ న్యూస్: విద్యుత్ అధికారులతో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో ఉన్నటువంటి ప్రతి గ్రామాలు, పట్టణంలోని వార్డులు విద్యుత్ కొరత లేకుండా ప్రజలకు విద్యుత్ అంతరాయం లేకుండా విద్యుత్ అందించాలని, అదేవిధంగా విద్యుత్ స్తంభాలు గానిలో వోల్టేజ్ ఉన్న దగ్గర ట్రాన్స్‌ఫార్మర్ తెప్పించి ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. వర్షాకాలంలో కరెంట్ షాక్ తగలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ముఖ్యంగా రైతులకు 24 గంటల విద్యుత్ అందించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆ రీతిగా ప్రతి ఒక్క అధికారులు సిబ్బంది పనిచేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో విద్యుత్‌శాఖ డిఈ, ఎడిఈ,లు ఎఈలు, సిబ్బంది పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేత

సంస్థాన్ నారాయణపురం(మేజర్‌న్యూస్): సంస్థాన్ నారాయణపురం మండల పరిధిలోని సర్వేల్ గ్రామానికి చెందిన బూస ఝాన్సీ- శ్రీనివాస్‌కి 60,000 రూపాయల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో మంజురూ అయిన చెక్కును కాంగ్రేస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు షేక్ షబ్బీర్ లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో రామలింగేశ్వర స్వామి దేవాలయం గుత్త శేఖర్ రెడ్డి, మాజీ చైర్మన్ వెల్లంకి చంద్రయ్య గౌడ్, మాజీ సర్పంచ్ మానిపాటి సతీష్ కుమార్, గుజ్జ సింగిల్ విండో డైరెక్టర్ పగిళ్ళ యాదయ్య, వేనుముల శంకర్ రెడ్డి, మాజీ వార్డు మెంబర్స్ చిలకరాజు రాజు పాల్గోన్నారు.

### రక్షా బంధన్ సందర్భంగా చారుమతి చైల్డ్‌కేర్ సెంటర్‌లో

# 'జగిని టెక్స్‌టైల్స్' వారి అన్నదాన కార్యక్రమం



నల్గొండ అర్బన్, మేజర్‌న్యూస్ : నల్గొండ పాన గల్లులోని చారుమతి చైల్డ్‌కేర్ సెంటర్‌లో అన్నదాన కార్యక్రమం జరిగింది. రక్ష బంధన్‌ను పురస్కరించుకొని జగిని టెక్స్‌టైల్స్ యజమాని జగిని వెంకన్న సహకారంతో బాలల సంక్షేమ కేంద్రం చారుమతి చైల్డ్‌కేర్ సెంటర్‌లో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఎస్పీ రాములు నాయక్ మాట్లాడుతూ చిన్నారులకు చక్కని భవిష్యత్తులను అందిస్తున్న చారుమతి చైల్డ్‌కేర్ సెంటర్ సేవలను అభినందించారు. భవిష్యత్తులో హెచ్‌ఐవి వ్యాధిగ్రస్తులు, డ్రగ్స్, గంజాయి లేని సమాజం ఏర్పాటవ్వాలని ఎఎస్పీ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చారుమతి చైల్డ్‌కేర్ సెంటర్ వ్యవస్థాపకులు శ్యామల నాగసేన రెడ్డి, మేనేజర్ శ్రీలత, మొదలగువారు పాల్గొన్నారు. అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన జగిని టెక్స్‌టైల్స్, జగిని దంతవైద్యశాల, జగిని వెంకన్నకి వ్యవస్థ నిర్వాహకులు ధన్యవాదాలు తెలిపారు.

# ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు



హాలియా, మేజర్‌న్యూస్ : అనుమల మండలంలో హాలియా మున్సిపాలిటీలో హాలియా ప్రధాన కూడలిలో అనుముల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వారు మాట్లాడుతూ భారతదేశాన్ని అనేక రంగాలలో అభివృద్ధి చేసిన ధృవతార, ఐటీ రంగానికి పునాదులు వేసిన మార్గదర్శి, నిరుపేదలకు అండగా నిలిచిన ఆపద్బాంధవుడు, భారతదేశాన్ని అభివృద్ధి, అక్షర ప్రదాత, సాంకేతిక సమాచార పరిజ్ఞానం, సర్వ శిక్ష అభినయ్ సూత్రధారి, దేశ సేవకు జీవితాన్ని ధారపోసిన భరతమాత ఒడిలో తుదిశాస వదిలిన దివంగత ప్రధాని భారతరత్న, అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు గౌని రాజ రమేష్ యాదవ్, తక్కేలపల్లి సైదులు, యూత్ కాంగ్రెస్ అనుముల మండల అధ్యక్షుడు నకిరేకంటి సైదులు, మాజీ ఉపసర్పంచ్ పాంపాటి శ్రీనివాసులు, గడ్డం రమణయ్య, కృష్ణారెడ్డి, చెరుపల్లి ముత్యాలు, సుధాకర్, వర్కాల మల్లారెడ్డి, చందు, ఒట్టి కొట్టి శ్రీనివాస్, గార్లపాటి గోవర్ధన్, వెంకటేశ్వర్లు, గోపిశెట్టి వెంకన్న, దుండిగల నరసింహ, వెంకటేశ్వర్లు, యడవెల్లి రాంబాబు, అంజయ్య, కొంగరి రవి, కృష్ణ, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

**భువనగిరి :** భారత స్వర్గీయ మాజీ ప్రదాని రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి భువనగిరి పట్టణ కాంగ్రేస్ అధ్యక్షులు కూర వెంకటేష్ ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెల్పారు. ఈ వేడుకలకు భువనగిరి మున్సిపాల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, పీసీసీ పదాన కార్యదర్శి, భువనగిరి మార్కెట్ కమీటి చైర్మన్,భువనగిరి మున్సిపాల్ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ ప్రమోద్ కుమార్,మాజీ చైర్మన్ బర్రె జహంగీర్, పీసీసీ డెలిగెట్ తంగళ్లపల్లి రవి కుమార్ పాల్గోన్ని జయంతి వేడుకలను ఘనంగా నిర్వమించారు. అనంతరం మాటలాడుతు రాజీవ్ గాంధీ దేశానికి ఎంతో సేవ చేసారని, కంప్యూటర్ పరిజ్ఞానంను తీసుకు వచ్చి,యువతకు ఉద్యోగ కల్పనలో ఎంతగారో కృషి చేసారని తెల్పారు. భారదేశంను అన్ని రంగాలలో నిలిపి



ప్రపంచంలోనే ఉన్నత స్దీతికి తీసుకుపోయారని తెల్పారు. అయన ఆశయాలను రాబోవు తరాలకు నేటి యువత ముందుకు తీసుకుపోవాలని కోరారు. 25 సంవత్సరాలు ఉన్న ఒటు హక్కును 18సంవత్సరాలుకు కుదించి యువతకు భాగస్వామ్యం కల్పించారని తెల్పారు.భారత రాజకీయ రంగంలో అమన త్యాగం వెలకట్టలేనిది అని అన్నారు. ఈ కార్యక్రమములో సేవాదళ్ రాష్ట్ర ప్రదాన కార్యదర్శి పిట్టల బాలరాజు, యువజన కాంగ్రేస్ భువనగిరి జిల్లా అధ్యక్షులు బర్రె నరేష్, యువజన కాంగ్రేస్ భువనగిరి ఆసేంబ్లీ ఇంచార్జ్ చిస్తీ,పడిగెల ప్రదీప్, శ్రీకాంత్ పాల్గోన్నారు.

**మిర్యాలగూడ టౌన్ :** మిర్యాలగూడలో మంగళవారం నాడు మాజీ ప్రధాని



రాజీవ్‌గాంధీ జయంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం రాజీవ్ భవన్ నందు, పట్టణంలోని రాజీవ్‌గాంధీ విగ్రహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, డిసిసి అధ్యక్షులు కేతావత్ శంకర్ నాయక్, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజీవ్ గాంధీ భారతదేశానికి సుస్థిర పాలన అందించి దేశ ప్రజల కోసం ఎన్నో సంస్కరణలు చేసి, అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత రాజీవ్ గాంధీకి దక్కుతుందని సైన్స్ అండ్ టెక్నాలజి తీసుకొచ్చిన ఘనత రాజీవ్ గాంధీదే అని కొనియాడారు. బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం కృషి చేసిన మహానీయుడు రాజీవ్‌గాంధీ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ధీరావత్ స్కైలాబ్ నాయక్, పట్టణ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు గాయం ఉపేందర్‌రెడ్డి, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ముదిరెడ్డి నర్సిరెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి చిలుకూరి బాలు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులు, పొదిల శ్రీనివాస్, తమ్ముడబోయిన అర్జున్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఆవుల బక్కరెడ్డి, మేడ నరేందర్ రెడ్డి, ఐఎన్‌టియుసి జిల్లా అధ్యక్షులు అంబటి సోమయ్య పట్టణ అధ్యక్షులు చాంద్ పాషా, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యాక్షులు ఇమ్రాన్, అజయ్, జేల్లా వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**కోదాడ :** దేశాన్ని 21వ శతాబ్దంలో తీసుకెళ్లేందుకు ఆనాడు ప్రధానిగా రాజీవ్



గాంధీ తీసుకున్న చర్యల వల్లనే ప్రపంచంలోనే చేస్తా సాంకేతిక రంగాల్లో ముందుకు దూసుకుపోతుందని పిసిసి డెలికేట్ నెంబర్ చింతకుంట లక్ష్మీనారాయణ రెడ్డి అన్నారు. మంగళవారం పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లెఫ్ట్ కెనాల్ మాజీ చైర్మన్ లక్ష్మీ నారాయణ రెడ్డి మాట్లాడుతూ ఆనాడు రాజు చేసిన కృషివులనే లేడు దేశంలోని యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయి అన్నారు. 2029లో రాహుల్ గాంధీని ప్రధాని చేసే వరకు కార్యకర్తలను విశ్రమించవద్దన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎర్నేని వెంకటరత్నం బాబు, మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని ప్రమీల, వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరావు, ఉపాధ్యక్షులు బాగ్దాద్, పట్టణ యూత్ కాంగ్రెస్ నాయకులు డేగా శ్రీధర్, సోషల్ మీడియా నల్లగొండ పార్లమెంట్ ఇన్చార్జి రజినీకాంత్, మున్సిపాలిటీ కౌన్సిలర్లు తిప్పిరి శెట్టిసుశీల రాజు, ఎండి ఖదీర్ వంటిపులి శీను, రమ, షేక్ ఖాజా, షేక్ షాబుద్దీన్, ఎండి ఖదీర్, పెండెం వెంకటేశుర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు పంది తిరుపతయ్య, కాంపటీ శ్రీనివాసరావు, పాశం శ్రీనివాసరావు, గుడుగుంట్ల సాయి, దావెల్, కొండల్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

# విషపూరిత జ్వరాల్ని నిర్మూలిద్దాం

## రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : దోమలను నివారిద్దాం ఆరోగ్యాన్ని పెంచుకుందామని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మె ల్యే బీర్ల ఐలయ్య మంగళవారం ఓ ప్రకట నలో తెలిపారు. ఇంటి పరిసర ప్రాంతాల్లో నీటి నిల్వ ఉంచడంతోనే దోమలు పుట్టుక జరుగుతుందని, ఇవి మనుషులకు కుట్టడాం వల్లే రోగాలు పుడుతాయన్నారు. కావున నీటి నిల్వ లేకుండా చేసి దోమలను నివారించి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి అన్నారు.కాచి వడపోసిన నీరు, వేడి వేడి ఆహారం తీసుకో వాలన్నారు. బయటి ఆహారం విషమని ఇంటిలో ఆహారం అమృతమన్నారు. గర్భి ణులు, పిల్లలు,వృద్ధులు, తీవ్రమైన వ్యాధులు వున్న వారు అత్యంత జాగ్రత్తగా వుండాలన్నారు.జ్వర లక్షణాలు కనిపిస్తే సొంత వైద్యం కాకుండా దగ్గరలోని ప్రభుత్వ ఆసుపత్రిని సంప్రదించాలన్నారు. ప్రభుత్వ ఆస్పత్రిలో అన్ని మందులు అందుబాటులో ఉన్నాయన్నారు. అందుకే విషపూరిత జ్వరాల్ని నిర్మూలిద్దామని బీర్ల ఐలయ్య తెలిపారు.

# మల్లారెడ్డిపల్లి గ్రామంలో

# పల్లె ప్రకృతి వనంలో చెట్లు నరికివేత

## చింతపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన సెక్రెటరీ ఓ.సత్యనారాయణ





చింతపల్లి, మేజర్‌న్యూస్ : చెట్లు పెట్టాల్సింది పోయి పల్లె ప్రకృతి వనంలోని చెట్లను నరికి వేస్తున్న సంఘటన చింతపల్లి మండలంలోని మల్లారెడ్డి గ్రామంలో చోటు చేసుకుంది. మల్లారెడ్డిపల్లి పల్లె ప్రకృతి వనంలోని సుమారు 65 చెట్లను కొందరు వ్యక్తులు నరికివేశారు. పల్లె ప్రకృతి వనంలో సుమారు 2000 కానుగ, అడవి తంగేడు, ఇతర పండ్ల మొక్కలను సుమారు 5లక్షల రూపాయలు వెచ్చించి 5సంవత్సరాలక్రింద నాటారు. ఆ గ్రామానికి చెందిన వ్యక్తులు అదును చూసి ఆ చెట్లను సోమవారం నరికి వేశారు. ఈ విషయమై గ్రామ కార్యదర్శి సత్యనారాయణ కి గ్రామస్తులు సమాచారం ఇవ్వగ, పల్లె ప్రకృతి వనాన్ని సందర్శించి అధికారుల ఆదేశాలు లేకుండా చెట్లు నరికి వేసారని నిర్ధారించి స్థానిక ఎంపీడీవో, ఎంపీఓ, ఏపీఓకు ఫిర్యాదుచేసినట్టు తెలుస్తోంది. విచారణ జరిపి అట్టి వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని పోలీస్ స్టేషన్లో కార్యదర్శి పిర్యాదు చేశారు. ఈ వ్యవహారం మండలంలో చర్చనీయాంశమైంది. అదేవిధంగా మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో పరిశీలిస్తే ఏ గ్రామంలో ఎన్ని చెట్లు నాటారు. ఎన్ని నరికారు అనేది తెలుస్తుంది అని వివిధ గ్రామాల ప్రజలు తెలిపారు.

# విశ్రాంత ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

## టాప్రా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలకుర్తి కృష్ణమూర్తి




కోదాడ, మేజర్‌న్యూస్ : రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం జాప్యం చేయకుండా పరిష్కరించాలని తెలంగాణ ఆల్ పెన్షనర్స్ విశ్రాంత ఉద్యోగుల అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలకుర్తి కృష్ణమూర్తి అన్నారు. మంగళవారం కోదాడ పబ్లిక్ క్లబ్ ఆడిటోరియంలో టాప్రా, టీఎస్ యూటీఎఫ్ కోదాడ డివిజన్ ఆధ్వర్యంలో నిర్వహించిన స్వర్గీయ గడ్డం వెంకట్ రెడ్డి సంతాప సభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఉద్యోగ విరమణ చేసిన ఉద్యోగులకు ప్రభుత్వం వెంటనే ప్రతిఫలాలు చెల్లించాలని కోరారు. గత మార్చి నెల నుండి ఉద్యోగ విరమణ చేసిన ఉద్యోగులకు నేటి వరకు బెనిఫిట్స్ అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. డిఏ బకాయిలు క్వాంటం పెన్షన్ హెల్త్ కార్డులు సమస్యలను పరిష్కరించాలన్నారు. గడ్డం వెంకట్ రెడ్డి మృతి టాప్రా పోరాటాలకు తీరని లోటు అన్నారు. యుటిఎఫ్ సంఘంలో తెలం గాణ ఆల్ పెన్షనర్స్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్‌లో గడ్డం వెంకట్ రెడ్డి చేసిన సేవలను స్మరించారు. అనంతరం పలు సోదర సంఘాల నాయకులు వెంకటరెడ్డితో తమకున్న అనుబంధాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో టాప్రా రాష్ట్ర ఉపాధ్యక్షులు సీతారాములు, పెన్షనర్ల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ల సీతారామయ్య ముత్తవరపు రామారావు రామ నరసయ్య యుటిఎఫ్ సంఘంలో పలు హోదాలో ఉన్న నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆంజనేయ స్వామికి ఆకు పూజ



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో మంగవారం క్షేత్రపాలకుడు ఆంజనేయ స్వామి వారికి శాస్త్రోక్తంగా నాగవల్లి దళార్చనలు కొనసాగాయి. శ్రీ లక్ష్మీ నరసింహ స్వామికి నిత్యారా ధనలు జరిగాయి. విష్ణు పుష్కరిణి చెంత గల ఆంజనేయ స్వామికి అర్చక బృందం మాన్య సూక్త పటణాలతో అభిషేకం నిర్వంహించారు. సింధూరం వివిధ రకాల పూల మాలలతో స్వామిని అలంకరించి సహస్ర నామ పటణాలతో నాగవల్లి దలార్చన నిర్వహించారు. ప్రధాన ఆలయంలో స్వయంభూలను కవచం మూర్తులను పూజించిన అర్చకులు మండపం లో ఉత్సవమూర్తులకు అభిషేకించి అర్పించారు. పాతగుట్టలో ఆంజనేయ స్వామికి ఆకు పూజ నిర్వహించారు. అనుబంధ రామలింగేశ్వరుడిని కొలిచి చర మూర్తులను పంచామృతాలతో అభిషేకించి బిల్వ పత్రాలతో అర్పించారు. మంగళవారం వివిధ కైంకర్యాలలో వచ్చిన ఆదాయం 10,39,750.

# ఇంటింటికి మొక్కల పంపిణీ

## పాల్గొన్న మున్సిపల్ చైర్‌పర్సన్, కమిషనర్

కోదాడ, మేజర్‌న్యూస్ : స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మున్సిపాలిటీ పరిధిలోని 21వ వార్డులో స్థానిక కౌన్సిలర్ కట్టేబోయిన జ్యోతి శ్రీనివాస్ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని ప్రమీల రమేష్, కమిషనర్ రమాదేవిలు ఇంటింటికి పూల మొక్కల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంపిణీ చేసిన ప్రతి ఒక్క మొక్కను నాటి సంరక్షించి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కోదాడ మున్సిపల్ ఆర్.ఐ. పార వీరయ్య, వార్డు పెద్దలు చామర్తి బ్రహ్మం, నంబూరి సూర్యం, రామినేని సత్యనారాయణ బీరవెల్లి ప్రతాప్ రెడ్డి తెప్పనిశీను, కేతిరెడ్డి రామిరెడ్డి, దేవరం శ్రీనివాస్ రెడ్డి, లైటింగ్ ప్రసాద్,బొడ్డు వీరయ్య, వంక తిరుపతి రెడ్డి గారు.కేతిరెడ్డి రామిరెడ్డి, చలిగంటి రవీందర్ రెడ్డి. గండు అశోక్, గద్దె మురళి, వార్డు మహిళలు, వార్డ్ ఆఫీసర్ కాసాని వెంకట్, ఆర్పి అరుణాంజలి, మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



# కరాటే పోటీల్లో కృష్ణవేణి, నక్షత్రలు రాణించడం పట్ల హర్షం



తుంగతుర్తి, మేజర్‌న్యూస్ : భువనగిరిలో జరిగిన జాతీయస్థాయి కరాటే పోటీల్లో తుంగతుర్తి మండల కేంద్రానికి చెందిన జిల్లా ప్రజా పరిషత్ పాఠశాలకు చెందిన 8వ తరగతి విద్యార్థులు కృష్ణవేణి బ్రౌన్ మెడల్, డిజిఆర్ఎం పాఠశాలకు చెందిన 7 తరగతి విద్యార్థులు నక్షత్ర గోల్డ్ మెడల్ కష్టపడి కరాటే పోటీలో రాణించి మెడల్స్ సాధించడం అభినందనీయమని కరాటే కోచ్ లీడర్ బొంకురి అరుణ అన్నారు. వీరు మెడల్స్ సాధించడం పట్ల సుమన్ కరాటే సంస్థ అధ్యక్షుడు మాస్టర్ బూడిద సైదులు, తుంగతుర్తి హెచ్ ఎం ప్రవీణ్ కుమార్, మేధావులు వివిధ పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ప్రస్తుతం దైనందిక జీవితంలో విద్యార్థులకు, యువతకు కరాటే తప్పనిసరి అని అభిప్రాయపడ్డారు.

# కాపుగల్లు క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారిగా ఝాన్సీ



కోదాడ, మేజర్‌న్యూస్ : కోదాడ మండల పరిధిలోని కాపుగల్లు క్లస్టర్ వ్యవ సాయ విస్తరణ అధికారిగా ఝాన్సీ బాధ్యతలు స్వీకరించారు. సాధారణ బదిలీల్లో భాగంగా ఆమె చిమిర్యాల క్లస్టర్ నుంచి కాపుగల్లుకు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా మంగళవారం బాధ్యతలు చేపట్టిన ఆమె రైతు వేదికలో వివిధ కారణాల చేత రుణమాఫీ కానీ రైతుల నుంచి దరఖాస్తు లను స్వీకరించారు. కాపుగల్లు, గణపవరం గ్రామాల రైతులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించేందుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు.